చిన్నారిపై జరిగిన దాడిని ఖండించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

బాధ్యులను కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లా గంట్యాడ పోలీసు స్టేషన్ పరిధిలో చిన్నారిపై జరిగిన దాడిని ఖండిస్తున్నానని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారిక సంబంధాలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అమరావతి పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి సంఘటన వివరాలు తెలుసుకుని సభ్య సమాజం తలదించుకునే ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. ఈ విషయంపై జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తో మాట్లాడిన మంత్రి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 7 వినతులు

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్: విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 7 వినతులు వచ్చాయి. పలువురు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలను కమిషనర్ పి. నల్లనయ్యకు అందజేసారు. ఈ మేరకు ఆయా వినతులను సంబంధిత విభాగాల అధికారులకు పరిష్కార నిమిత్తం ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 3, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 2, రెవెన్యూ విభాగానికి సంబంధించి 1, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఒక వినతి వచ్చాయి. ఈ సందర్భంగా కమిషనర్ పి.నల్లనయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నకు 7 వినతులు వచ్చాయని వాటిని ప్రాధాన్యత క్రమంలో వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు. ఇందుకోసం ఆయా సమస్యలను సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, ఏఓ మూర్తి, డిఈ మణికుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పెదనడపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఈనెల 24న ఎస్ కోట గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎస్జీఎఫ్ నిర్వహించబడిన అండర్ 14,17 బాల బాలికల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన పెదనాడపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం హరిణి,బి విష్ణుకుమార్, అండర్ 17 గాను.ఎం యోగేశ్వరరావు, బి రేష్మ అండర్ 14 గాను ఎంపికయ్యారు. అదేవిధంగా అక్టోబర్ 21 రఘు మండ లో నిర్వహించబడిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి బి జ్యోతి 9వ తరగతి. రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రామారావు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

61 డివిజన్‌లో ఫీవర్ సర్వే



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : నగరంలో ఫీవర్ సర్వే ముమ్మరంగా సాగుతోంది. 61 సచివాలయాల పరిధిలో సిబ్బంది టీముల వారీగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేపడుతున్నారు. ఏఎన్ఎంలు, ఎమినిటీస్ మరియు హెల్త్ సెక్రటరీలు బృందంగా వెళ్లి ఫీవర్ సర్వే తో పాటు మంచినీటి నాణ్యత పరీక్షలు, అలాగే పరిసర ప్రాంతాలు పారిశుధ్య పరంగా ఏ విధంగా ఉన్నాయో వంటి వివరాలను నమోదు చేస్తున్నారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య ఆదేశాల మేరకు 15 రోజులు పాటు ప్రత్యేక ఫీవర్ సర్వే కార్యచరణ రూపొందించారు. ఆ ప్రకారం సిబ్బంది అంతా ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి డయేరియా కేసులు ఏమైనా ఉన్నాయా లేక సాధారణ జ్వరాలు ఉన్నాయా వంటి వివరాలను ఏఎన్ఎంలు సేకరిస్తున్నారు. తాగునీటి నాణ్యత పరీక్షలను ఎమినిటీస్ కార్యదర్శులు చేపడుతున్నారు. అలాగే హెల్త్ కార్యదర్శులు పరిసర ప్రాంతాలు పరిశుభ్రత, దోమలు వృద్ధి కాకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆరుబయట చెత్తలు వేయకుండా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : విశాఖపట్నం డివిజన్ కౌన్సిల్ ఆఫ్ ఎల్ఐసి మేనేజ్మెంట్ కొత్తగా తీసుకొచ్చిన, తీసుకొస్తున్న కొత్త పాలసీలలో నిబంధనలు పాలసీదారులకు ఏజెంట్లకు ఇబ్బందికరమైన నిర్ణయాలపై వ్యతిరేకంగా జాతీయస్థాయి నాయకులు పిలుపుమేరకు విజయనగరం బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్ లు యూనియన్ నాయకులు చిల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసి ఆఫీసు ఎదుట ఏజెంట్లు నిరసన తెలియజేశారు. దీనికి ఎల్ఐసి ఆల్ ఇండియా చైర్మన్ ఎన్.గజపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెంట్ ల కమిషన్ గతంలో వలే (సెప్టెంబర్ వరకు గల)కొనసాగించాలి, పాలసీలపై జి ఎస్ టి ని రద్దు చెయ్యాలి, పాలసీ దారులకు బోనస్ (వడ్డీ)పెంచాలి, పాలసీల లోన్ పై వడ్డీ తగ్గించాలి, కనీస భీమా మొత్తాన్ని (లక్ష పాలసీ విలువ కొనసాగించాలి, క్లా బ్యాక్ క్లాజు ను రద్దు చెయ్యాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో అల్ ఇండియా ఈ సి మెంబెర్ కె వి రమణ, ట్రెజరరీ టి పవన్, సెక్రటరీ ఇల్లాపు కృష్ణ, డివిజనల్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ వాసుదేవరావు, హానర్బుల్ ప్రెసిడెంట్ సూరినాయుడు, జోనల్ ఈ సి మెంబెర్ బి వి రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రయ్య, ఈసీ మెంబెర్ లు, ఏజెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

మార్పులను రద్దు చేసే వరకు పోరాటం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)లో ఇటీవల యాజమాన్యం ప్రవేశపెట్టిన మార్పులను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఐఆర్ డిఎ రాజకీయ వ్యవహారాల చైర్మన్ ఎన్ గజపతిరావు అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసి విజయనగరం బ్రాంచ్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజపతి రావు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో భాగస్వాములైన ఏజెంట్లకు అన్యాయం చేయడం తగదన్నారు. ఇటీవల యాజమాన్యం తీసుకున్న తిరోగమన నిర్ణయాల వల్ల ఏజెంట్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఎల్ఐసిని నిర్వీర్యం చేసేందుకు యాజమాన్యం కుట్ర పన్నుతుందని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం అందరికీ భీమా కల్పించాలని నిర్ణయించినప్పటికీ ఎల్ఐసి పాలసీ ప్రీమియం పెంచడం దారుణమన్నారు. ఏజెంట్లకు నష్టం చేకూర్చే క్లాబ్లాక్ విధానాన్ని రద్దు చేయాలని గజపతిరావు డిమాండ్ చేశారు. భారతదేశంలో భీమా రంగానికి మంచి అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి తరుణంలో ఏజెంట్లకు మనుగడకు ముప్పు వాటిల్లే నిర్ణయాలను విరమించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కమిటీ సభ్యుడు కెవి రమణ, జోనల్ కమిటీ సభ్యుడు బద్దుకొండ వెంకట రమణ, బ్రాంచ్ అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ, కార్యదర్శి ఇల్లాపు కృష్ణ కోశాధికారి తుమ్మలగుంటి పవన్ కుమార్, యూనియన్ గౌరవ అధ్యక్షుడు సబ్బవరపు సూరినాయుడు, డివిజన్ ఉపాధ్యక్షుడు జరజాపు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుకండి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో రోటరీ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో "రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధి గా హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - దేశంలో, రాష్ట్రంలో రక్త నిధుల్లో రక్తం కొరత ఉన్నదని, రక్తం కొరతను తగ్గించేందుకుగాను తమవంతు బాధ్యతగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విజయనగరం తోపాటు బొబ్బిలి, చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో కూడా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున రక్త దానం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ రక్త దానంతో ఇతరులకు ప్రాణ దానం చేసినట్లేనని, రోడ్డు ప్రమాదాలు, ఇతర అనారోగ్య పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్నఈ వ్యక్తులను, రక్త హీనత కారణంగా ఇబ్బందులకు గురువుతున్న ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, వారికి రక్తాన్ని అందించాలనే లక్ష్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు.ప్రాణాలను రక్షించేందుకు మనం చేసిన రక్తదానంతో ఒక వ్యక్తి జీవితం నిలబడుతుందన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా సమాజ శ్రేయస్సు, రక్షణకు, శాంతియుత వాతావరణానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా నేడు రక్తదాన శిబిరాన్ని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్ డ్ రిజర్వు, విజయనగరం సబ్ డివిజను పరిధిలో పని చేస్తున్న పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఎన్సిసి క్యాడెట్స్ పాల్గొని రక్తదానం చేసారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫ్రూట్ జ్యూస్, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేసారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని, యుతను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, రోటరీ క్లబ్ తరుపున సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు, యువత రోటరీ బ్లడ్ బ్యాంకుకు 52 యూనిట్ల రక్తంను అందించారు. అదే విధంగా బొబ్బిలిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 154 యూనిట్ల రక్తాన్ని, చీపురుపల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 107 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్, ఎన్.వి.ఎస్. రక్త నిధులకు అందజేసామన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు చోట్ల నిర్వహించిన రక్తదాన శిబిరాలు ద్వారా 313 యూనిట్ల రక్తాన్ని రక్త నిధి కేంద్రాలకు అందజేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగే శ్వరరావు, రోటరీ వైద్యులు డా.మహేష్, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్ అంచాలియా, సెక్రటరీ రవి కే మండ, జాయింట్ సెక్రటరీ వి.నారాయణ మూర్తి, నీత, మస్తానరావు, వీరభద్రరావు, వి.సుబ్బరాజు, సిఐలు ఎ.వి.లీలారావు, బి.వెంకటరావు, ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ వినతి

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం విద్యాశాఖ ఏడి టివి శ్రీనివాస్ కు. ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథక కార్మిక సంఘం (ఏఐటియుసి) వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కే. స్రవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పిల్లలకు పౌష్టిక ఆహారం కింద రాగి జావ ఇవ్వడం జరిగిందని, దాని తయారికి అయిన ఖర్చు గత సంవత్సర కాలంగా ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించలేదని తక్షణమే ఏజెన్సీలకు బిల్లు చెల్లించాలన్నారు.ప్రస్తుతం ఎలిమెంటరీ స్కూల్కు 5.97పైసలు, హై స్కూల్స్ కు 8.57 పైసలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రస్తుతం మెస్చార్జీలకు అనుకూలంగా ఎలిమెంటరీ స్కూల్కు 15 రూపాయలు హైస్కూల్స్కు రూ.20లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదే విధంగా ప్రభుత్వాలు మారుతున్నాప్పుడల్లా స్కూల్లో పనిచేస్తున్న కార్మికులను తొలగించి క్రొత్తవారిని నియమిస్తున్నారు కనుక కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రమాద స్థలం లో పనిచేయడం వలన వారికి ఆరోగ్య భద్రత, ఈ.యస్.ఐ., పి.యఫ్. లు సౌకర్యాలు కల్పించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కేవలం సేవా దృక్పథంతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నేటికీ అన్యాయం జరుగుతుందన్నారు.

నిబంధనల మేరకే బాణసంచా దుకాణాలకు అనుమతులు

- దీపావళి సందర్భంగా ఏ ఒక్క ఘటన జరగడానికి వీల్లేదు
- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలకోసం నిబంధనలు పాటించిన వారికే అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ షాపు ఏర్పాటుకూ అనుమతులు మంజూరు చేయవద్దని స్పష్టంచేశారు. రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీచేసి అన్ని నిబంధనలు పాటించినట్టు ధృవీకరించిన తర్వాత మాత్రమే దుకాణాల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేయాలని చెప్పారు. బాణసంచా పేలుడు వంటి ఘటనలు జరిగితే వాటి ఏర్పాటుకు ధృవీకరించిన అధికారులే బాధ్యత వహించవలసి వుంటుందన్నారు. షాపుల ఏర్పాటులో ఎలాంటి రాజీ వద్దని స్పష్టంచేశారు. అనుమతి లేకుండా జిల్లాలో ఎక్కడా బాణసంచా దుకాణాలు ఏర్పాటు కావడానికి వీల్లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులతో నేరుగాను, ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. దీపావళి సందర్భంగా జిల్లాలో ఎక్కడా బాణసంచా విక్రయాల వల్ల ప్రమాదాలు జరగడానికి వీల్లేదని చెప్పారు. విజయనగరంలో ఒకే చోట కాకుండా నగరంలో మూడు లేదా నాలుగు ప్రదేశాల్లో విక్రయాలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్.డి.ఓ., డి.ఎస్.పి, జిల్లా ఫైర్ ఆఫీసర్లు సంయుక్తంగా పరిశీలన జరిపి బాణసంచా విక్రయాలకు ప్రదేశాలను ఎంపిక చేయాలన్నారు. జిల్లాలో ఈ నెలాఖరు వరకు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సరిగా నిర్వహించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని మండలస్థాయి ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మండల బృందాలతో మాట్లాడి నిరంతరం పారిశుద్ధ్య పనులు కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు.

వినతులను వేగవంతంగా పరిష్కరించాలి

ప్రజా వినతులను వేగవంతంగా, అర్జీ దారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జిల్లా కలె క్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డి.ఆర్.ఓ. శ్రీనివాసమూర్తితో కలసి వినతులను స్వీకరించారు. వినతులను ఆయా శాఖల జిల్లా అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కరించాల్సిన వినతులపై ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఆయా వినతిని పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. వినతుల పరిష్కార వేదికలో మొత్తం 220 వినతులు అందాయి. ఇందులో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 161, డి.ఆర్.డి.ఏ.కు 12, జిల్లాపంచాయతీ అధికారికి 12, గ్రామవార్డు సచివాలయ శాఖకు 09, నగరపాలక సంస్థకు 7, విద్యా శాఖకు 5, వైద్య ఆరోగ్యశాఖకు 04, డి.సి.హెచ్.ఎస్. 03, ఇ.పి.డి.సి.ఎల్.కు 3 వంతున వినతులు అందాయి.

వెదుళ్లవలస గ్రామ వ్యవసాయ రైతుల ఆందోళన బాట

కలెక్టరుకు వినతి

విశాలాంధ్ర-గరివిడి: మండలంలో వెదుళ్లవలస గ్రామంలో వ్యవ సాయ రైతులు ఆందోళన బాట పట్టారు. ఆ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 215-3, 216-3 ప్రభుత్వ భూమి రస్తా గా ఉంధి. ఈ ప్రభుత్వ భూమి లో అక్రమ కట్టాడాలు, నిర్మాణాలు జరుగుతున్నాయని వ్యవసాయ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రస్తా చీపురుపల్లి నుంచి బిల్లలవలస గ్రామం కు వెళ్లే బీటీ రోడ్డును ఆనుకొని ఈ ప్రభుత్వ రస్తా ఉంది. ఈ ప్రధాన రహదారి నుంచి రస్తా మీదుగా వంగపండు చెరువు, భారికి బంద, పట్నాయక్ చెరువు, పిని చెరువు, రాజుల కోనేరు ఈ చెరువులు కింద ఉన్న ఆయ కట్టు పొలానికి వెళ్లేందుకు ఈ రస్తా ఎన్నో వందల సంవత్సరాల నుంచి వినియోగం లో ఉంది. ఈ చెరువులు కింద సుమారు 200 ఎకరాల విస్తీర్ణం లో భూమికి సంబంధించి 50 మంది వరకూ రైతులు ఈ రస్తానే వినియోగించుకుంటున్నారు. చీపురుపల్లి - బిళ్ళలవలస వలస పోవు ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకుని పైన తెలిపిన సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి లో ఆ గ్రామస్తుడు మన్నెపూరి సత్యనారాయణ సన్ అఫ్ లేట్ సాంభమూర్తి అక్రమ సిమెంట్ నిర్మాణం చేపట్టి రస్తా రహదారిని మూసివేసి నిర్మాణం చేపడుతున్నారు. అక్రమ నిర్మాణం వలన దిగువ ఉన్న రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు ట్రాక్టర్ లు, చెరుకు లారీలు, ఎడ్ల బళ్ళు, బోర్ వెల్ లారీ లు వెళ్ళుటకు, వచ్చుటకు దారి లేకుండా పోయింది. సంబందిత అధికారులు రైతులు, స్థానిక ప్రజల భాధను అర్థం చేసుకొని అక్రమ నిర్మాణం ఆపవలసిందని జిల్లా కలెక్టర్ కు , తహసీల్దార్ కు సోమవారం పిర్యాదు చేసారు.

జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటుపై మహిళల నిరసన

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: పట్టణంలోని ప్రకాశం మార్కెట్ కు వెళ్లే రహదారిలో గౌరీశకర్ కాలనీ వద్ద గల జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయొద్దంటూ సోమవారం మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పరువు మహిళలు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ నాయకులు బీశెట్టి అరుణకుమారి పేరుతో మంజూరైన మద్యం షాపు నెంబరు 141 ప్రస్తుతం పట్టణంలోని విశాఖ అరకు రహదారిలో గల ఆకులు డిపో వద్ద అమ్మకాలు చేస్తున్నారని. ప్రభుత్వ నిబంధనలో భాగంగా నేషనల్ హైవేకు 200 మీటర్ల దూరంలో ఉండాలనే నిబంధనకు లోబడి ప్రకాశం మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేయదలసారని ఇందుకు వ్యతిరేకిస్తున్నామని యువకులు, వృద్ధులు సంచరించే ప్రాంతంలో మద్యం ఏర్పాటు చేస్తే పలు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, మహిళల రక్షణకు భంగం వాటిల్లే అవకాశం ఉందని, దీనిపై అధికార యంత్రాంగం సరైన నిర్ణయం తీసుకుని జనాభాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటును నిలిపివేయాలని కోరుతున్నామన్నారు.

ఎఆర్‌పేట సొసైటీలో రైతులకు రవాణాచార్జీలు చెల్లింపు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-జామి: మండలంలోని అన్నం రాజుపేట సిఎసిఎస్‌కు 2021 ఏడాదికి సంభందించి రైతులకు ధాన్యం రవాణా చార్జీలు విడుదలయ్యాయి. ఈనిధులను రైతులకు చెల్లించడంలో సిబ్బంది జాప్యం చేస్తున్నారని విశాలాంధ్రలో వచ్చిన కథనానికి టీడీపీ నేత, మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు స్పందించి సోమవారం నుంచి సిబ్బందితో పిఎసిఎస్‌లోనే చెల్లింపులు జరిపేలా ఏర్పాట్లు చేసారు. ఈక్రమంలో సొసైటీ సిబ్బంది పెదబాబు తనదైన శైలితో హెచ్చరించడం జరిగింది. దీంతో సిఇవో గురువులు ఆధ్వర్యంలో సిబ్బంది రైతులకు చెల్లింపులు చేసారు. వారం రోజులపాటు చెల్లింపులు చేస్తామని రైతులు తీసుకోవాలని కోరారు.

వి.కె ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బేబీనాయన100 సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర-బాడంగి: స్థానిక బాడంగి జిల్లా పరిషత్ పాఠశాలలో విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వివిధ పాఠశాలల్లో చదువుతున్న దూరప్రాంతాలనుండి పాఠశాలకు వస్తున్న అమ్మ,నాన్న లేని ఆర్ఫాన్, సెమీ అర్ఫాన్ విద్యార్థులకు అమెరికాలో స్థిరపడ్డ రెళ్ల జానకిరామయ్య కుమారుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసుధైక కుటుంబం ట్రస్ట్ తరపున రూ.6లక్షల విలువైన 100 సైకిళ్లను బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదుగా సోమవారం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.కె ట్రస్ట్ ప్రధానంగా వెనుకబడిన ప్రాంతాలలో అనాధ విద్యార్థుల చదువు కొనసాగేలా,వారు ఉద్యోగంలో చేరే వరకు ఆర్థికంగా చేయుతను ఇస్తున్నందుకు వారికి బొబ్బిలి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదములు తెలుపుతారు .మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించటానికి ముందుకు రావాలని కోరారు. వికె ట్రస్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల కళలు కన్న మంచి జీవితాన్ని సొంత తల్లిదండ్రులులా వి కె ట్రస్ట్ చేయుతనందిస్తుందనిఅన్నారు. ఇంతకు పూర్వం కాకినాడ, శ్రీకాకుళం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని, ఈ కార్యక్రమం బాడంగిలో నిర్వహించటానికి ప్రధాన కారణం ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు పాఠశాలలో దివ్యాంగులకు చేపడుతున్న సేవా కార్యక్రమాలు సోషల్ మీడియాలో చూసి ఇదే పాఠశాలలో అమ్మ,నాన్న లేని అనాధ పిల్లలు చాలామంది ఉన్నారని తెలుసుకొని ఆగస్టులో 30 సైకిల్స్ పంపిణీ చేయటం జరిగింది.ఇంకొంతమదికి సాయం అందాలని కొత్త పాఠశాలలకు 100 సైకిల్స్ ఈరోజు ఇవ్వటంజరిగింది అని ఆర్థికంగా కూడా సాయం చేయటం జరుగుతుందని భవిష్యత్ లో మెరిట్ స్కాలర్షిప్ కూడా ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ రామారావు,వైస్ ఎం పి పి భాస్కరరావు, ఎంపీటీసీ శ్రీనివాసరావు సర్పంచ్ కె రమేష్, తెంటు రవి, బెనర్జి,వివిధ పార్టీల కార్యకర్తలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంఈఓ1, 2 రాజేశ్వరి, లక్ష్మణ దొర హెచ్.ఎం దత్తి సత్యన్నారాయణ హాజరయ్యారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా 154 మంది రక్తదానం

విశాలాంధ్ర-బొబ్బిలి: సమాజంలో ఆరోగ్యంగా ఉండి 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డీఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా నేడు బొబ్బిలి పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ, వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి. శ్రీనివాసరావు, పట్టణ సీఐ సతీష్ కుమార్ లు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 154 మంది యువత రక్తదానం చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ సతీష్ కుమార్ , ఎస్సై రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అభిమాని ఫౌండేషన్ నిర్వాహకులు రెడ్డి రాజగోపాల్ నాయుడు, అభ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ చింతా శారదా తదితర్లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర-గుర్ల: సాధారణ బదిలీల్లో భాగంగా మండలంలో పనిచేసే మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు సిబ్బంది వేరే ప్రాంతాలకు బదిలీ అయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటిసి అప్పలనాయడు శాలువాలుతో సన్మానించి బహుమతులు అందించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో విశిష్ట సేవలు అందించి బదిలీపై వెళ్లిన అధికారులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. శేషుబాబు, ఏవో ఏ.టి వరప్రసాద్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్ : విజయనగరం నియోజకవర్గంలో, 31వ డివిజన్ నుండి 50వ డివిజన్ వరకు ప్రజల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోవడానికి సోమవారం అశోక్ గారి బంగ్లాలోని పార్టీ కార్యాలయం లో "ప్రజా దర్బార్" నిర్వహించిన పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతి రాజు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ వినతులను సమర్పిస్తూ తమ సమస్యలను వివరించారని అన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించడానికి, ప్రజలకు సహాయ సహకారాలు అందించగలుగుతామో అందుకు మేము నిరంతరం కృషి చేస్తామని ఆమె కొనియాడారు.

దోషిని కఠినంగా శిక్షించాలి

అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించిన చైర్మన్

విశాలాంధ్ర-విజయనగరం : అభం శుభం తెలియని మూడున్నర ఏళ్ల చిన్నారిపై అకృత్యానికి పాల్పడిన దోషిని కఠినంగా శిక్షించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. నేరాన్ని వీలైనంత త్వరగా విచారించి, నిందితుడికి కఠిన శిక్ష పడేటట్టు చూడాలని ఆయన సూచించారు. గంట్యాడ మండలంలో చిన్నారిపై జరిగిన లైంగిక దాడిని ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి ఈ సందర్భంగా చైర్మెన్ సానుభూతి తెలిపారు.

ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్‌డా. డివిజి శంకరరావు దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: గంట్యాడ మండలానికి చెందిన చిన్నారి అత్యాచార ఘటనపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించారు.బాలికకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సూచించారు. సభ్య సమాజం తలదించుకునే ఘటనకు పాల్పడిన నిండితుడిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

వెలుగు ఏరియా కోఆర్డినేటర్ గా ఎన్ ఆదయ్య

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం వెలుగు ఏరియా కోఆర్డినేటర్ గా ఎన్ ఆదయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈయన ఎస్ కోట ఏరియా కోఆర్డినేటర్ గా విధులు నిర్వహించారు అనంతరం సాధారణ బదిలీలు భాగంగా గజపతినగరం బదిలీపై వచ్చారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆదయ్య కు ఏపీఎంలు సీసీలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

కళింగ కోమటి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తంగుడు రామకృష్ణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా చీపురుపల్లి కి చెందిన తంగుడు రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నాడు శ్రీకాకుళం లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనము లో జరిగిన రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ సంఘం సమావేశంలో తంగుడు రామకృష్ణారావుని విజయనగరం జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్ని కోవడం జరిగినది. కార్యవర్గ సభ్యులు సమక్షంలో ప్రమాణస్వీకారం జరిగినది. ఆ సందర్భంలో చీపురుపల్లి మరియు పరిసర ప్రాంతాల రాష్ట్ర కళింగ కోమటి సభ్యులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు తొంగుడు రామకృష్ణ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసినారు.

పంచాయితీ నిధులు పక్కదారి పట్టించొద్దు....

విశాలాంధ్ర- శృంగవరపు కోట టౌన్: పంచాయితీ నిధులు పక్కదారి పట్టించొద్దని మండలంలో గల వైసిపి ప్రజా ప్రతినిధులు మండల అధికారులకు సోమవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వెంకటలక్ష్మి, రెండో ఎంపీపీ పినిశెట్టి రమణ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ చట్టం ప్రకారం ప్రభుత్వ జీవోలకు లోబడి అన్ని గ్రామ పంచాయతీలకు మంజూరు కాబడిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ప్రతిపాదించబడిన ప్రతి సివులు పనులు కార్యరూపం దాల్చుటకు గ్రామ సభల తీర్మానాలను అనుసరించి అభివృద్ధి పనులు చేపట్టాలని తీర్మానం సిఫారసు లేకుండా ఇతరులతో పనులను చేపట్టి గ్రామపంచాయతీల నిధులు పక్కదారి పట్టించొద్దని మండల అధికారులైన ఎంపీడీవో, పంచాయతీరాజ్ జేఈ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈఈ, మరియు ఆర్డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ అధికారికి వినతి పత్రాలను అందజేశామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి సంస్థని నిర్వీర్యంలో భాగమే ఏజెంట్లు, ఖాతాదారులపై భారాలు



విశాలాంధ్ర- శృంగవరపు కోట టౌన్: ఎల్ఐసి సంస్థని నిర్వీర్యం చేయటంలో భాగంగానే ఎల్ఐసి మేనేజ్మెంట్ ఏజెంట్లు, ఖాతాదారుల పై మోపుతున్న బారాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అసోసియేషన్ ఎస్ కోట బ్రాంచ్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, సెక్రటరీ సన్యాసి దేవుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా లియాఫీ యూనియన్ పిలుపులో భాగంగా ఏజెంట్లు, ఖాతాదారులపై యాజమాన్యం అవలంబిస్తున్న బారాలకు నిరసనగా సోమవారం బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి మేనేజ్మెంట్ ఏజెంట్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు పూనుకుందని ఇది ఎల్ఐసి సంస్థను నిర్వీర్యం చేయటంలో భాగమైనని అందులో భాగంగానే పాలసి మినిమం ప్రీమియం లక్ష నుండి రెండు లక్షల కి పెంచారని అన్నారు, పట్టాదారులపై పెంచిన ప్రీమియం ఉపసంహరించాలని, పాలసీలపై జీఎస్టీ రద్దు చేయాలని, బోనస్ను పెంచాలని, పాలసీపై కస్టమర్లకు లోను ఇంట్రెస్ట్ తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జాయింట్ సెక్రెటరీ కేకే నాయుడు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ కె ఎస్ హెచ్ మోహన్, ఏజెంట్లు జి.వి సత్యం, కె ఏ రామారావు, పోతన్న, అప్పలస్వామి, వెంకట్రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను చట్ట పరిధిలో తక్షణమే పరిష్కరించాలి : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'' (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెనల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ సోమవారం నిర్వహించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, పరిష్కారానికి చట్ట పరిధిలోచర్యలు చేపట్టి, న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 32 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 6, కుటుంబకలహాలకు సంబంధించి 2 ఫిర్యాదులు, మోసాలకు పాల్పడినట్లుగా 8 ఫిర్యాదులు, ఇతర విషయాలకు సంబంధించినవి 16 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.లీలారావు, డిసిఆర్బి ఎస్ఐ రాజేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-తెర్లాం: గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ డి టి, జి సత్యనారాయణ తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఆదేశాలతో సోమవారం పూని వలస గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామంలో రీ సర్వేలో జరిగిన తప్పులను సరిచేయాలని గ్రామ సర్పంచ్ రావిపల్లి. రమణమూర్తి కోరారు. అనంతరం రైతులు వినతి పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి టి జి సత్యనారాయణ, ఎం. ఆర్ ఐ, ఎం ఎస్ కె నాయుడు, మండల సర్వేయర్ వి సాయికుమార్, వీఆర్వో పి గౌతమి మరియు వీఆర్వో బృందం రాము, శ్రీనివాసరావు, ఎం రవికుమార్, పాల్గొన్నారు.

ఆరోగ్యం పై ప్రతీ ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండులో తిరుమల-మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం వైద్య శిబిరాన్ని నిర్వహించి, పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - శాంతి భద్రతల పరిరక్షణకు అంతర్గత భద్రతకు పోలీసుశాఖ శక్తి వంచన లేకుండా పని చేస్తూ, తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించక పోవడంవల్ల, అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అంతేకాకుండా, ఆరోగ్యపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోతున్నారన్నారు. మావోయిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు వృధా కారాదని, వారి త్యాగాలను స్మరించుకొంటూ, తిరుమల - మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో కార్డియాలజీ, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, డెంటల్ నిపుణుల సహకారంతో పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, సామాన్య ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో పోలీసు కుటుంబాలు, సామాన్య ప్రజలు సుమారు 65మంది పాల్గొనగా, వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేసారు. తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న కొంత మందిని గుర్తించి, మెరుగైన వైద్యం కోసం తిరుమల-మెడికవర్ ఆసుపత్రికి రిఫర్ చేసారు. ఈ మెడికల్ క్యాంపులో తిరుమల మెడికవర్ వైద్యులు కార్డియాలజిస్టు డా. జ్యోతి, జనరల్ ఫిజిషియన్ డా.సంతోష్, జనరల్ సర్జన్ డా.హేమచంద్, డెంటల్ డా.వేదవతి, పిఆర్వోలు మురళి, సత్తిబాబు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని, వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, టాస్క్ ఫోర్స్ సిఐ బి.వెంకటరావు, 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంజూరైన ఉపాధి పనులన్నీ రెండు రోజుల్లో ప్రారంభం కావాలి

- వెండర్ రిజిస్ట్రేషన్లు మంగళవారం లోగా పూర్తి చేసి పంపాలి
- వెండర్ వివరాలను పంపని ఎంపిడిఓ ల పై ఆగ్రహం
- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: గ్రామ సభలలో ఆమోదం పొందిన ఉపాధి పనులన్నిటినీ బుధవారం లోగా ప్రారంభించాలని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మండల అధికారులకు ఆదేశించారు. జనవరి నాటికి పనులన్నిటినీ ప్రారంభించవలసి ఉన్నందున అత్యంత ప్రాధాన్యత నిచ్చి ఈ పనులను పూర్తి చేయాలనీ సూచించారు. సోమవారం మండల అభివృద్ధి అధికారులతో, ఈ.ఓ.పి.ఆర్.డి లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనుల పై సమీక్షించారు. ఇప్పటి వరకు 20 మండలాలు మాత్రమె వెండర్ రిజిస్ట్రేషన్ వివరాలను పంపించారని, మిగిలిన మండలాలు మంగళవారం ఉదయానికే పంపించాలని ఆదేశించారు. ఏ వెండర్ కు ఏ వర్క్ ఇచ్చారనేది పంచాయతి స్థాయిలో తీర్మానం చేసి మాప్ చేసి పంపాలని మంగళవారం ఉదయం లోపల చేరక పోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామ సభలలో జిల్లాలో ఉపాధి హామీ నిధులతో 2199 పనులను మజురు చేయగా 1215 పనులకు వెండర్ రిజిస్ట్రేషన్ జరిగిందని, వెండర్ రిజిస్ట్రేషన్ జరిగిన పనులను మంగళవారం నుండి ప్రారంభించాలని, మిగిలినవి బుధవారం నుండి ప్రారంభం కావాలని ఆదేశించారు. పనుల్లో ఎక్కడ నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలానికి ఫార్మ్ పాండ్స్ వెయ్యి చప్పున లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఈ పనులకు వెంటనే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. కాటిల్ షేడ్స్ కు 3 వేల దరఖాస్తులు పంపడం జరిగిందని, వెంటనే మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఇక పై ప్రతి రోజు సమీక్షిస్తానని, పనులు పురోభివృద్ధి కనపడకపోతే చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమావేశం లో ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ .ఈ ఉమా శంకర్, పంచాయతి రాజ్ ఎస్.ఈ శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జే.డి డా. వై.వి రమణ, డ్వామ ఏ.ఓ , డివిజనల్ పంచాయతి అధికారి మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా లైసెన్స్ మంజూరు చేసిన పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

జేసీకి ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దత్తరాజేరు మండలం పెదమానాపురం పశువుల సంతకు అక్రమంగా లైసెన్స్ మంజూరు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు 'జీవ బంధు' లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద దత్తిరాజేరు మండలం పంచాయతీ విస్తరణ అధికారి వాణిశ్రీ, పెదమానాపురం పంచాయతీ కార్యదర్శి వాసంతిలను సస్పెండ్ చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించి జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లోగిస రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద సంత ప్రతిరోజు ఈ సంత జరుగుతుందని ముఖ్యంగా శుక్ర, శని ఆదివారాల్లో ఈ సంతలో పశువులు కొనుగోలు చేసి లారీల్లో వేనల్లో కుక్కి కబేలాలకు పంపించడం బాధాకరమన్నారు .ఈ సంతలో మౌలిక సదుపాయాలు లేనందున అధికారులు ఈ సంతల లైసెన్స్ రెన్యువల్ చేయడానికి ముందుకు రాకపోవడంతో ఒకరు ఇద్దరు అధికారులకు మచ్చిక చేసుకొని మిగతా అధికారులు ఎన్ ఓ సి ఇవ్వనప్పటికీ అక్రమంగా గత నాలుగేళ్లుగా లైసెన్స్ మంజూరు చేస్తున్నారన్నారు. ఇది హైకోర్టు ఆదేశాలకు జీవో నెంబర్ 23 కు విరుద్ధంగా సంతలకు లైసెన్స్ మంజూరి చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కు, మున్సిపల్ సెక్రటరీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర గవర్నర్ కి ఫిర్యాదు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు జిల్లా కలెక్టరుకు, జిల్లా పంచాయతీ అధికారి కి, లేఖలు రాసి ఉన్నరు కానీ ఎటువంటి చర్యలు లేకపోవడంతో మరలా ఫిర్యాదు చేయగా జిల్లా పంచాయతీ అధికారిని, డివిజనల్ పంచాయతీ అధికారిని, దత్తిరాజేరు ఈ ఓ పి ఆర్ డి వాణిశ్రీని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి పిలిచి అప్పటి కమిషనర్ సూర్యకుమారి సంతల బాగోతంపై మందలించడం జరిగిందన్నారు. సంతల లైసెన్స్ రెన్యువల్ చేసేసారు ఎన్నిసార్లు చెప్పినా దున్నపోతు పై వర్షం కురిసినట్లు కసాయి వారితో కుమ్మక్కై ఒక్క రోజు జరగవలసిన సంత వారం రోజులుగా జరుగుతున్న వీరు పట్టించుకోకుండా వారి యాజమాన్యంపై కేసులు పెట్టకుండా వారికి బానిసల్ల వ్యవహరిస్తున్నారు. కావున నిబంధనకు, జీవో నెంబర్ 23 కు, హైకోర్టు ఆదేశాలకు, జంతు హింస నివారణ చట్టాలకు, గోవధ నిషేధ చట్టాలకు, పంచాయతీరాజ్ చట్టాలకు, సీసీఏ రూల్స్ కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న దత్తిరాజేరు మండల పంచాయతీ విస్తరణ అధికారి వాణిశ్రీ, పంచాయతీ కార్యదర్శి వాసంతి ను సస్పెండ్ చేయాలని అక్రమంగా ఇచ్చిన లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతలపూడి రూపవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.ఆర్ సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్ పల్లి రవి కిరణ్, పట్టణ మహిళా అధ్యక్షులు చెన్న తులసి, పట్టణ మహిళా కార్యదర్శి పెందుర్తి సంతోషి, పట్టణ ఉపాధ్యక్షులు చెన్నా హరి ప్రసాద్, పట్టణ కార్యదర్శి పెందుర్తి గోపి, పట్టణ సహాయ కార్యదర్శి పారాది సులోచన, పట్టణ కమిటీ అధికారా ప్రతినిదులు గుమ్మడి అభిషేక్, బండారు సాయి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ముందుగుండు నిల్వలపై చర్యలు తప్పవు

సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : దీపావళి సందర్భంగా మందు గుండా సామాగ్రి అక్రమ నిల్వలు జరిపిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు అన్నారు. సోమవారం చీపురుపల్లిలో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దీపావళి సందర్భంగా చీపురుపల్లి సర్కిల్ పరిధిలో ఏ ఒక్కరైనా అక్రమం ముందు గుండ నిల్వలు ఉంచినట్లు గాని, అక్రమ రవాణా జరుపుతున్నట్లుగాని తమ పరిశీలనలో తేలితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు అన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్ దారులు మాత్రమే బాణాసంచాలను విక్రయాలు జరపాలన్నారు. చీపురుపల్లి సర్కిల్ పరిధిలో చీపురుపల్లి లో ఒకటి, గుర్లలో రెండు,షాపులకు, బుధ రాయవలస లో మూడు షాపులకు, బాణాసంచా విక్రయాలకు అనుమతులు తీసుకున్నారన్నారు, అనుమతులు తీసుకున్న వారు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు అమ్మకాలు జరపాలని, ఎ టువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు, విక్రయ కేంద్రాలకు సమీపంలో అగ్ని ప్రమాదాలు వాటిలితే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిర్వాహకులకు హెచ్చ రించామన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరిగిన సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా బాణా సంచాలు తయారు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.అక్రమ బాణాసం చాల తయారీ కారణంగా ఏవైనా ప్రమాదాలు జరిగితే భారీ ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా బాణాసం చాలను రవాణా జరిపితే సోదాలు జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ముం దస్తు చర్యల్లో భాగంగా విక్రయదారులందరిని పిలిపించి హెచ్చరికలు జారీ చేశామన్నారు. బాణాసంచా విక్రయాలను కూడా నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే అమ్మకాలు జరపాలన్నారు. ఏ ఒక్కరు నిబంధన అతిక్రమించిన చర్యలు తప్పు అని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు. ఇప్పటికే సర్కిల్ పరిధిలో గల ఎస్ ఐ ల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను సోదాలు జరిపి అక్రమ రవాణాల పైన చర్యలు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బైరిపురంలో ఎంఎల్ఎస్ పాయింట్ పెట్టాలి...

గద్దెకు మేరకముదుదాం మండల డీలర్ల వినతి....

విశాలాంధ్ర-చీపురుపల్లి : నరకముదుదాం మండలంలో గల సుమారు 44 రేషన్ డిపోలకు సంబంధించి బైరిపురం మార్కెట్ యార్డ్ లో ఎం.ఎల్.ఎస్ పాయింట్ను ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్, మాజీ ప్రభుత్వం గద్దె బాబురావును మెరక ముడిదం మండల డీలర్ల సంఘం కోరారు. సోమవారం నాడు చీపురుపల్లిలో గద్దె నివాసంలో మెరక ముడదాం మండల డీలర్లు అందరూ కలిసి గద్దెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గద్దే బాబురావుకు దుస్సాల తో సన్మానం చేసి డీలర్లు తమ గోడు వినిపించారు. మండలం మొత్తం 44 రేషన్ డిపోలు ఉన్నప్పటికీ తెర్లాం మండలం ఎంఎల్ఎస్ పాయింట్ నుండి 18 డిపోలకు సరుకులు రవాణా చేస్తుండగా, మిగిలిన డిపోలు మొత్తం చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ నుండి సరుకులు విడిపించుకుని రవాణాతో పెనుబారాన్ని పడుతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా భారం కారణంగా సకాలంలో సరుకులు విడిపించుకోలేక ఇబ్బందులు పడుతున్నా మన్నారు. బైరిపురం మార్కెట్ యార్డులో ఓ గోడౌన్ ఖాళీగా ఉన్నందున మెరకముదుదాం మండలం సంబంధించి ఎమ్మెల్యేస్ పాయింటును బైరిపురంలో ఏర్పాటు చేయాలని ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. బైరిపురం మార్కెట్ యార్డులో ఎంఎల్ఎస్ పాయింటును ఏర్పాటు చేయగలిగితే పక్కనే గల దత్తిరాజేరు మండలంలోని పది డిపోలకు సంబంధించి ఆ ఎమ్మెల్యే పాయింట్ నుండి సరుకులను సరఫరా చేయవచ్చునని ఈ సందర్భంగా గద్దెకు వారు వివరించారు. ప్రభుత్వం ఉన్నదా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా గద్దె బాబురావును డీలర్ల సంఘ నేతలు కే శ్రీనివాసరావు గొర్లె ఆనంద్ రావు తదితరులు కోరారు.

ఉపాధి పనులు సర్పంచులు చేసేలా ఆదేశాలు ఇవ్వండి

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో సోమవారం ఉపాధి పనులు సర్పంచ్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని, ఓటమి ప్రభుత్వం సర్పంచులు కాకుండా వేరే వారితో పనులు చేయించాలని చూస్తుందని దీనికి నిరసనగా సర్పంచులు ఎంపీడీవో రేగు. రాంబాబు కు వినతి పత్రం అందజేశారు. వీరితో ఎంపీపీ ప్రతినిధిఎస్ బాబ్జీరావ్, జడ్పిటిసి ప్రతినిధి గర్భపు రామారావు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ప్రతినిధి అప్పలరాజు, సర్పంచుల సంఘం అధ్యక్షులు కుసుమూరు సర్పంచ్ తెంటుసత్యం నాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖలో విధులు నిర్వర్తించి అకాల మృతి చెందిన ఉమామహేశ్వర నాయుడు కుటుంబానికి ఉద్యోగుల సంఘం 30 లక్షలు ఆర్థిక సహాయం



విశాలాంధ్ర-బొబ్బిలి : ఆగస్టు నెలలో విజయనగరం మండల వ్యవసాయ అధికారి మోపాడు ఉమామహేశ్వర నాయుడు అకాల మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులు లేని అనాదులుగా మిగలడం వారిని ఆదుకొనుటకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం అధికారులు మానవతా దృక్పథంతో ఉద్యోగ కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పంతో ఉద్యోగులు ఒక నెల జీతం కేటాయించడంతో 30 లక్షల రూపాయల నగదు ను ఫిక్స్ డిపాజిట్ రూపంలో అగ్రికల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ , అగ్రికల్చర్ డైరెక్టర్ సనపతి దిల్లేశ్వరరావు చేతులు మీదుగా చెక్కుని మృతుడు ఇద్దరు పిల్లలకు అందజేశారు .చదువులు ఇబ్బంది లేకుండా వ్యవసాయఅధికారుల సంఘం ఈ రీతిన స్పందించి వారికి ఆర్థికంగా సహాయం చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాధికారుల సంఘం సెక్రటరీ డి ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు కమలాకర్ శర్మ, ఉత్తరాంధ్ర జిల్లాల వ్యవసాయ అధికారుల సంఘ సెక్రెటరీ , అధ్యక్షులు మరియు కోశాధికారులు పాల్గొన్నారు .

రాయితీపై మంజూరైన ఆటోలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండలో ఉన్న శ్రీవిశాఖ గ్రామీణబ్యాంకు(ఎస్విజివిబి):శాఖపిఎంఇజిపి పథకంలో కలగాడకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ఆటోలను రాయితీపై రుణాన్ని అందజేసింది. ఈనేపథ్యంలో నూతన ఆటోలను స్థానిక ఎస్కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి చేతులమీదుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేసారు. ఈసందర్భంగా ఆటోలకు పూజలు చేసిన ఎమ్మెల్యే లబ్ధిదారులు సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక ఉపాధి అవకాశాలు వస్తున్నాయని అందరూ ఉపయోగించు కోవాలని సూచించారు. పిఎంఇజిపి పథకంలో ఒక్కో లబ్ధిదారునికి ఆటోకు రూ.3,50లక్షల రుణం ఇవ్వడం జరిగిందని, రుణంలో లక్షకు రూ.30వేలు చొప్పున రాయితీ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నేతలు, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి పథకాలను తనిఖీ చేసిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

విశాలాంధ్ర-జామి: మండలంలోని ప్రజలకు తాగు నీరు అందిస్తున్న రక్షితమంచినీటి పథకాలను ఆర్డబ్ల్యూఎస్ డిఇలు వై.గోవిందరావు, పైడిరాజులు సోమవారం అకస్మికంగా తనిఖీ చేసారు. పథకాలకు సంభందించిన ట్యాంకుల పరిసరాలను, అలాగే క్లోరినేషన్, తాగునీటి సరఫరా విదానంతోపాటు రక్షిత పథకం ఏవిదంగా మెయింటైన్ చేస్తున్నారో స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. వీరితోపాటు స్థానిక ఆర్డబ్ల్యూఎస్ జెఇ పర్వతితోపాటు ఆయా సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, సూపర్‌వైజర్‌లు హాజరయ్యారు. మండలంలోని జామి, అలమండ, భీమసింగి సిపిడబ్ల్యూఎస్ పథకాలను పరిశీలించి నీటి నాణ్యతను తెలుసుకున్నారు.

గరివిడి పోలీస్ కార్యాలయంలో భారీ ఎత్తున రక్త దాన శిభిరం



విశాలాంధ్ర-గరివిడి: స్థానిక పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ లోకేశ్వ రావు ఆధ్వర్యంలో, చీపురుపల్లి డిఎస్పీ ఎస్ రాఘవులు అధ్యక్షతన అమరవీరుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిర కార్యక్రమంను డిఎస్పీ ప్రారంభించారు. 107 దాతల నుంచి 250మీ.లీ చొప్పున రక్తం ను సేకరించారు. ఎన్విఎం బ్లడ్ బ్యాంకు వారు సేకరించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రక్తదాత అంటే ప్రాణదాతతో సమానమని తెలిపారు సమయానికి అత్యవసర పరిస్థితిలో రక్తం అందక చాలా ప్రాణాలు పోతున్నాయని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు. సిఐ జి శంకరరావు మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు ప్రజలు వీడాలని అన్నారు ముఖ్యంగా యువత ఇటువంటి కార్యక్రమాలలో అవగాహన, ఆసక్తి పెంచుకొని పాల్గొనాలని మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు రక్తదాతలను అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్ఐలు, ఏఎస్ఐలు, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

సత్య కళాశాలలో కరాటే లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కరాటే చాంపియన్షిప్ లో పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో కోచ్ సంతోష్ కుమార్ ఆధ్వర్యం లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు అక్టోబర్ 27 న ఆశీర్వాద్ కళ్యాణ మండపం విశాఖపట్నం లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ కరాటే చాంపియన్షిప్ పోటీల లో వివిధ విభాగాల లో తమ ప్రతిభతో పతకాలు సాధించారు. గంటా కనక రావ్ మెమోరియల్ ఇన్విటేషనల్ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ - జరుగుతుంది. చీఫ్ అధినేత కె. సుమన్ ఆధ్వర్యం లో విజయనగరం డిస్ట్రిక్ట్ సేకరేటరి కె. సంతోష్ కుమార్ , పి .హేమంత్ - గోల్డ్, సిల్వర్ పి. పి. కుస్వర్ కుమార్ - గేల్డ్, బ్రోన్జ్, కె. శివ గ్రాట్స్ - సిల్వర్, బ్రోన్జ్, బి. రేశ్వంత్ - కాంస్యం, బ్రిన్రే, జె. శరత్ - రజతం, రజతం, ఎం. సాతువిక్ - కాంస్యం, కాంస్యం, బి. శ్రీకర్ - రజతం, బి-హర్ష రజతం, బి. ధనుష్- రజతం, పి. భార్గవ్- కాంస్యం, బి-జోగేంద్ర - కాంస్య, బి-స్రుజిత- బ్రౌన్సస్, బి. సమీక్ష- కాంస్య పథకాలను కుర్మిటే కట విభాగంలో సాధించారు. ఈ సందర్భంగా సత్య కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి , ఫిజికల్ డైరెక్టర్లు మహేష్ , ప్రసాద్. పతకాలు సాధించిన వారిని అభినందిస్తూ ఇంకా జాతీయ అంతర్జాతీయ స్థాయి లో రాణించాలని ఆకాంక్షించారు.

సోంపురంలో రూ.18వేల విలువైన బాణసంచా సామగ్రి పట్టివేత

వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి

విశాలాంధ్ర-వేపాడ : జిల్లా ఎస్పీకి వచ్చిన సమాచారంపై మండలంలోని సోంపురం గ్రామంలోని ఎస్టీ కాలనీలో రూ. 18వేల 880ల విలువైన బాణసంచా సామగ్రినీ సోమవారం స్వాధీనం చేసుకున్నామని వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి తెలిపారు.గ్రామానికి చెందిన గొర్లి వెంకన్న అనే వ్యక్తి గేదెల సత్యవతి ఇంటి పక్కన బాణసంచా సామగ్రిని తయారు చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.సుమారు 1100తారాజువ్వలు, 176వంకాయ బాంబులు ఈ దాడిలో దొరికాయని వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై దేవి తెలిపారు.

ప్రభుత్వ భూములు అమ్మేసుకుంటున్నారు...!

వీలుపర్తి, వెల్దాం రైతులు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర-వేపాడ : రైతులకు ప్రభుత్వం అప్పగించిన డీ- ఫారం భూములను లీజు పేరుతో తీసుకొని అమ్మేసుకుంటున్నారని వీలుపర్తి వెల్దాం గ్రామాలకు చెందిన పలువురు రైతులు తహసిల్దార్ జె.రాములమ్మకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని వీలుపర్తి వెల్దాం గ్రామాల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 2, 3,4,5,6,7,8, లలో గల సుమారు 70ఎకరాల డి - పట్టా భూములను భీమవరంకు చెందిన బోసురాజు అనే అసామి రైతుల వద్ద నుండి లీజుకు రాయించుకున్నారని ఈ వ్యవహారంలో గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు మధ్యవర్తిత్వం వహించి లీజుకు రాయించారని ఇప్పుడు తీరా ఆ భూములను వేరొక కంపెనీకి ఎకరం రూ.11 లక్షలు రేటు నిర్ణయించుకుని క్రయంకు అమ్మేస్తున్నట్టు తమకు తెలిసిందని గోకేడ అప్పలనాయుడు,గోకాడ నరస్సిబాబు,వేపాడ అన్నపూర్ణ, కంబాల ముత్యాలు,గోకాడ కృష్ణ నాయుడు,ఏడివాక దేముడు, పచ్చి కూర శ్రీరామ్,గుండి పార్వతి,లక్కవరపు శంకర్, తదితరులు ఆరోపిస్తున్నారు. భోసురాజు రాయించుకున్న లీజుకాలం పూర్తి అయినప్పటికీ మా భూములు మాకు అప్పగించకుండా భోద్ర అనే సంస్థకు రూ.11లక్షలకు అమ్మకం చేస్తున్నారని వారు ఆరోపించారు. డి- పట్టా భూములే కాకుండా ఈ భూములను ఆనుకొని ఉన్న గేడ్డ పోరంబోకు భూములను సుమారు 20 ఎకరాల వరకు ఉన్న వీటిని కూడా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అండతో అమ్మకం చేస్తున్నారని అంటున్నారు.ఈ విషయమై లీజు దారు బోసిరాజును అడగ్గా మీరంతా మీ భూములను అమ్మేశారని అందుకు సంబంధించి పత్రాలు మా వద్ద ఉన్నాయని అంటున్నారు.ప్రభుత్వ భూములను కారు చౌకగా లీజు పేరుతో ఆక్రమించుకోవడమే కాకుండా అమ్ముకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి చెందిన కొంతమంది పెద్దల అండదండలతో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను అమ్ముకోవడం గోరమంటున్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి ప్రభుత్వ డీ- ఫారం భూములను అన్యాకరాంతం కాకుండా చర్యలు చేపట్టి అర్హులైన నిరుపేద రైతులకు ఆ భూములను తిరిగి అప్పగించి ఆదుకోవాలని వీలుపర్తి వెల్దాం గ్రామ రైతులు గోకాడ నన్నిబాబు గోకాడ శ్రీను గోకాడ నరసింహబాబు వేపాడ అన్నపూర్ణ తదితరులు కోరుతున్నారు బోసురాజు నుండి రక్షణ కల్పించి ఆదుకోవాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ రాములమ్మ మాట్లాడుతూ ఈ విషయమై జిల్లా అధికారులకు నివేదికను అందజే అందించడంతోపాటు భూముల అమ్మకాలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి తగు న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

సర్పంచుల హక్కులను కాలరాస్తే సహించేది లేదు

సర్పంచుల మూకుమ్మడి హెచ్చరిక

ఎంపిడిఓకి తీర్మాన పత్రం అందజేత

విశాలాంధ్ర-వేపాడ: రాజ్యాంగ బద్దంగా సర్పంచులకు సంక్రమించిన హక్కులను కాలరాస్తే సహించేది లేదని మండలంలోని సర్పంచులు హెచ్చరించారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన, ఎంపిడిఓ సారథ్యంలోసోమవారం ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరాయి, ముకుందపురం, పీకేఆర్ పురం సర్పంచులు మాట్లడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులకు చెల్లించాల్సిన బిల్లులు పంచాయతీ ఉపాధి హామీ బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రాజ్యాంగ విరుద్ధమైన విధానాలతో బిల్లులు చెల్లించి సర్పంచుల ను అవమానించడం తగదన్నారు.అలాగే పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్పంచుల నోటీసులో పెట్టకుండా పనులు చేపడితే మంచి పోయి చెడు రావడం తప్పదన్నారు.ఎంపీడీవో సూర్యనారాయణ, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ఆలీలు పంచాయతీ కార్యదర్శులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చి సర్పంచులను గౌరవించేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ,పీఆర్ ఏఈ ఆలీ మాట్లాడుతూ అందరం మండల అభివృద్ధి కోసం కలసికట్టుగా పనిచేద్దామని, సొంత నిర్ణయాలు తీసుకుంటూ సర్పంచులను అవమాన పరిచేది లేదని భరోసా ఇచ్చారు.అనంతరం సర్పంచులు ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ఎస్ అప్పారావు,వేచలపు వెంకట చిన రాము నాయుడు,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఇసుకపై ప్రయివేటు పెత్తనం...!

కలెక్టర్ అదేశాలు బేఖాతర్

విశాలాంధ్ర-చోడవరం :ఇసుక తవ్వకాలు, అమ్మకాలు, స్టాక్ పాయింట్లు నిర్వహణ, ఇసుక సరఫరా వంటి కీలక బాధ్యతలను ప్రయివేటు ఏజెన్సీలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న ఖండిస్తున్నారు. మీడియాతో సోమవారం సమావేశమైన ఆయిన మాట్లాడుతూ ఈ బాధ్యతలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేసారు. ఉచిత ఇసుక విధానానికి సవరణల పేరిట రాష్ట్ర ప్రభుత్వం జిఓ.నెం.66 తో మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. దానిలో అంశాలు పరిశీలిస్తే ప్రభుత్వం తన బాధ్యత నుండి పూర్తిగా తప్పు కోవడానికి, ప్రైవేటుకు పెద్ద పీట వేసేందుకే దీనిని తీసుకు వచ్చినట్లు కనబడుతోందని తెలిపారు. ఇసుక ర్యాంపులు నిర్వహణ, తవ్వకాలు, స్టాక్ పాయింట్లు నిర్వహణ, సరఫరా వంటి బాధ్యతలను ప్రయివేటు వాళ్లకు అప్పగించి ప్రభుత్వం కేవలం ప్రేక్షక పాత్ర వహించేలా ఉండడం గర్హనీయమని పేర్కొన్నారు. వ్యక్తి గత అవసరాలు పేరు చెప్పి ఇసుకతో అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ ఇసుక ప్రైవేట్ వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే పలుసార్లు ఇసుక విధానంలో మార్పులు చేసినను, సి.ఎం. బహిరంగంగా అధికార పార్టీ నాయకులను హెచ్చరించినా వినియోగదార్లకు ఇసుక లభ్యత, ధర విషయంలో ఎటువంటి ఉపశమనమూ లేదన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇసుక దందాలో ప్రధాన పాత్రధారులనేది బహిరంగ రహస్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇసుక పై ప్రభుత్వ సవరణలు సాధారణ వినియోగదారుల కు ఏ మాత్రము ఉపయోగపడకపోగా, అధికార పార్టీ దయా దాక్షిణ్యాలపై ఆధార పడాల్సిన పరిస్థితి ఎర్పడుతుందని తెలిపారు. జి.ఓ లో పేర్కొన్న జిల్లా స్థాయి ఇసుక కమిటీల పేరుతో ఉచిత ఇసుక నిర్వహణ, ధరల నిర్ణయం, నిఘా, నియంత్రణ మొదలగు ముఖ్యమైన విషయాలపై అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధుల పెత్తనం మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వినియోగదారులే ఇసుక రీచ్ కు వెళ్లి తవ్వించుకొని, లోడ్ చేయించుకోవాలని, అలా చేయలేకపోతే ప్రయివేటు వారికి ఆపరేషన్ ఖర్చులు, నిర్వహణ ఛార్జీలతో పాటు ఇతర రుసుములు చెల్లించాలని స్పష్టం చేసిందని తెలిపారు. దీనివలన పేరుకు మాత్రమే "ఉచితం, ఆచరణలో రకరకాల పేర్లతో భవన నిర్మాణ దారుల నుండి ఇసుక పిండి డబ్బు వసూళ్ళు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఉచిత ఇసుక పథకం నామమాత్రంగా మారే ప్రమాదం ఉందని, ప్రయివేటు ఏజెన్సీలకు కాకుండా ఇసుక సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని సూచించారు. నదులు, వాగుల బ్రిడ్జిలు సమీపంలో వాహనదారులు ట్రాక్టర్లతో తమ సొంతానికి అని చెప్పి ఉచితంగా ఇసుక తీసుకువెళ్లే పద్ధతిని ఆపాలని వెంకన్న డిమాండ్ చేసారు.

విశాఖ డెయిరీ తగ్గించిన ఆవుపాలు ధరను వెంటనే పునర్దించాలి పాలుకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

మహా ధర్నా చలో విశాఖ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : విశాఖ డైరీ యాజమాన్యం ఆవు పాలు ధర తగ్గించింది. డెయిరీకి వచ్చిన లాభాలను డెయిరీ యాజమాన్యం ప్రతి సంవత్సరం వందలాది కోట్ల రూపాయలు వివిధ రూపాలలో అవినీతి, అక్రమాలు చేసి కాజేస్తు న్నారు. నష్టాలు డైలీ కి చూపిస్తున్నారని పాల రైతులు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. అజయ్ కుమార్ అన్నారు. విశాఖ డెయిరీ అభివృద్ధి చెంది లాభాలతో అనేక అనుబంధ రంగాలు స్థాపించడానికి కీలకమైన పాల రైతులకు గిట్టుబాటు ధర వచ్చిన లాభాలలో వాటా రైతులకు ఇవ్వడం లేదు. పాల కేంద్రాల్లో సిబ్బందికి కనీస వేతనం ఇవ్వడం లేదు. సంఘాల ఆర్థిక పరిపుష్టికి న్యాయంగా ఇవ్వవలసినవి ఇవ్వకుండా యాజమాన్యం దోచుకుంటుందని అన్నారు. ఆవు పాలు ధర తగ్గించినందున పాల రైతులకు ప్రతి పేమెంట్ కి ఇంతవరకు వచ్చే ఆదాయంలో వేలాది రూపాయలు తగ్గిపోతుంది. మరో ప్రక్క పశువులు దానా గడ్డి మందులు తదితర పెట్టుబడి పెరిగిపోతుంది. తగ్గించిన ఆవు పాలు ధర వెంటనే వెనక్కి తీసుకోవాలని విశాఖ డైరీలో ఉన్న అన్ని సంఘాల అధ్యక్షులు పాల రైతులు తీర్మానాలు చేసి ఆ కాపీలతో ఈ నెల 29 తేదీ పాల రైతులను తీసుకొని విశాఖ డైరీ వద్ద జరిగే మహా ధర్నా ఉద్యమంలో పెద్ద ఎత్తున కదిలి రావాలని ప్రచారం చేస్తూ పాల రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి త్రినాథ్ పాల్గొన్నారు.

మండల వీఆర్వో సంఘం అధ్యక్షులుగా ముచ్చి తిరుపతిరావు ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-తెర్లాం: మండల విఆర్ఓ సంఘం నూతన అధ్యక్షులుగా ముచ్చి తిరుపతిరావును డివిజన్ స్థాయి కార్యవర్గ సభ్యులు సువ్వాడ. నరసింహనాయుడు, వేణు నాయుడు ఆధ్వర్యంలో ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా కిల్లాడ. సుధాకర్ రావు, కోశాధికారిగా దుమ్మెద రాము, కార్యదర్శిగా లింగాల. గణపతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి అయ్యప్ప దేవాలయంలో ప్రారంభమైన స్వాములకు అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర-అనకాపల్లి: శ్రీ కన్యకా పరమేశ్వరి అయ్యప్ప దేవాలయంలో స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని చింతాడ హేమారావు ప్రారంభించారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమము సోమవారం నుండి డిసెంబర్ 1 వరకు వరకు ప్రతిరోజు మధ్యాహ్నం స్వాములకు, భవానీలకు, శివ భక్తులకు, వెంకటేశ్వర స్వామి భక్తులకు జరుపబడునని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు కటకము లక్ష్మణరావు తెలియజేశారు. ఈ ప్రసాదమునకు ముత్యాల వెంకటేశ్వరరావు , చింతాడ హేమారావు భక్తుల సహాయ సహకారములతో అన్న ప్రసాదము మన కన్యకా పరమేశ్వరి దేవస్థానం అయ్యప్ప దేవాలయంలో జరుగుతుందని ఆయన అన్నారు. గురుస్వాములు, స్వాములు అనకాపల్లి చుట్టుపక్కల ఉన్న అన్ని పీఠములు వాళ్ళు నాగులపల్లి, తిమ్మరాజుపేట, మునగపాక, చూచుకొండ ,మాడుగుల జగన్నాధపురం, తుమ్మపాల చుట్టుపక్కల ఉన్న ప్రతి ఊరు గురుస్వాములు స్వాములు విచ్చేసి అన్న ప్రసాదము స్వీకరించవలసిందిగా కోరారు. అన్న ప్రసాద కార్యక్రమం లో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్ష కార్యదర్శులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కొరుపోలు జగదీశ్వరరావు, గ్రంధి మాణిక్యం, అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు కటకం లక్ష్మణరావు, కార్యదర్శి ఉప్పల శ్రీనివాసరావు, కోశాధికారి వి వి ఎస్.కె పేర్రాజు, కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు తాటికొండ జీవన్, పూసర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, విద్యా వసతి, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-చోడవరం : ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, విద్యా వసతి ప్రభుత్వ గ్రాంట్ లను తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. చోడవరం మండలం ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సోమవారం విద్యార్థులు ఆందోళనకు దిగారు. పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, విద్య వసతి నిధులు విడుదల చేయాలని ధర్నా నిర్వహించి, అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. రమణ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి డిగ్రీ, పీజీ, బీటెక్, డిప్లమో, ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రావడం లేదని, విద్యా దీవెన, విద్యా వసతి ఇవ్వలేదని ఇవి రాకపోవడం వలన విద్యార్థుల ఫీజులు కట్టలేక తల్లిదండ్రుల పైన తీవ్రమైన భారం పడుతుందన్నారు. కొంతమంది తల్లిదండ్రులు ఫీజులు కట్టడానికి అప్పుల బారిన పడి భూములు, తల్లి పుస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారుగా 100 రోజులు పైగా దాటినను, విద్యార్థుల పట్ల ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఒకవైపు సెమిస్టర్ పరీక్షలు వస్తున్నాయి, సెమిస్టర్ ఫీజులు కట్టించుకోవాలి అంటే కాలేజీకి ఫీజు చెల్లించాలని ప్రైవేట్ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విద్య దీవెన విద్యా వసతులను బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేని ఎడల విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఏకంచేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలుపుదల : కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: మధుపాడ వద్ద పంపింగ్ లైన్ లీకులు ఏర్పడిన కారణంగా వాటిని మరమ్మతులు చేయు నిమిత్తం కంటోన్మెంట్ ట్యాంకు ద్వారా నీటి పంపిణీ జరిగే ప్రాంతాలలో మంగళవారం తాగునీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. కావున 41, 47 డివిజన్ ప్రాంతాలలో సంజీవ్ నగర్ కాలనీ, గొల్ల వీధి, పార్క్ రోడ్, రెహమాన్ ఆసుపత్రి రోడ్డు, బజారు వీధి, గంజిపేట, బంగారమ్మ కాలనీ, గొడుగులు వీధి, స్వీపర్ కాలనీ, కాంబోవీది, అరుంధతి నగర్, పివిజి నగర్ ప్రాంతాలలో మంగళవారం తాగునీటి పంపిణీ నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. కావున ఆయా ప్రాంత ప్రజలు పై విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

లాడ్జిలలో ఆకస్మిక తనిఖీ లు

విశాలాంధ్ర- గజపతి నగరం: గజపతి నగరంలో పలు లాడ్జిలలో విజయ నగరం ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సీఐ జిఏవి రమణ ఎస్ఐ కే లక్ష్మణరావు లు ఆకస్మికంగా ఆదివారం రాత్రి తనిఖీ చేశారు లాడ్జిల్లో ఉన్న వారి ఆధార్ కార్డులు అడ్రస్ ప్రూఫ్ క్షుణ్ణంగా పరిశీలించారు. అక్రమ కార్యకలాపాలపై ఆరా తీశారు లాడ్జిల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన లాడ్జి ఓనర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బొద్దాం పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బొద్దాం జిల్లా పరిషత్ హై స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి - 2, పి బాల భాస్కరరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 53 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థుల ఆధార్ కార్డుల జనరేషన్ చేయడం జరిగింది అన్నారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 10 మంది విద్యార్థుల ఆధార్ జనరేషన్ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.